

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆదిలాబాద్

8 పేజీలు | సోమవారం | నవంబర్ 6, 2023 | www.navatelangana.com



డిసెంబర్ 4న చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బొప్పని పద్మ
- ప్రజా సంఘాల దళిత సమ్మిట్ సదస్సు

5లో...



రాష్ట్ర నాయకత్వం సూచనల మేరకు ఎన్నికల వ్యూహం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్
- ఆసిఫాబాద్‌లో అసెంబ్లీ ఎన్నికలపై పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం

8లో...

'చేయి'తో చెలిమికి కటీఫ్..!

- కాంగ్రెస్‌కు గండ్రత్ సుజాత, సాజిద్‌ఖాన్, సంజీవరెడ్డి రాజీనామా
- నేడు నిర్ణయం ప్రకటించనున్నట్లు వెల్లడి
- ఎన్నికల ముంగిట హస్తం పార్టీలో కలకలం
- స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలువనున్న సంజీవరెడ్డి

మరికొన్ని రోజుల్లో అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీలో కలకలం రేపుతోంది. ఇన్నాండ్లు హస్తం పార్టీలో కీలక నాయకులుగా ఉన్న ముగ్గురు పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. తాజాగా జరగనున్న ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ ఆశించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీకి దూరం కావాలని భావిస్తున్నారు. ఏండ్లుగా చేయి పార్టీతో ఉన్న చెలిమికి కటీఫ్ చెప్పాలని నిర్ణయించుకున్నారు. సోమవారం అధికారికంగా విలేకరుల సమావేశం నిర్వహించి నిర్ణయం వెల్లడించేందుకు సిద్ధమవుతున్నారు. వీరు పార్టీకి రాజీనామా చేయనున్న సమాచారం ఆదివారం సాయంత్రమే తెలియడంతో ఆ పార్టీ కార్యకర్తల్లో కలవరం మొదలైంది. ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన ఈ ముగ్గురు కీలక నాయకులు ఆ పార్టీకి దూరం కావడంతో ఎన్నికల ముంగిట ఆ పార్టీ శ్రేణుల్లో కలకలం రేపుతోంది.







నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల ముగింట కాంగ్రెస్ పార్టీలో కలవరం మొదలైంది. ఆ పార్టీలో కీలకంగా ఉన్న ముగ్గురు నాయకులు పార్టీకి రాజీనామా చేయాలని భావిస్తున్నారు. తాజా ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ ఆశించి భంగపడిన నాయకులు పార్టీకి దూరమయ్యేందుకు సిద్ధమయ్యారు. ఏండ్లుగా పార్టీకి సేవలందించి బలోపేతం కోసం కృషిచేసిన తమకు టికెట్ కేటాయించకుండా పార్టీ తీవ్ర అన్యాయం చేసిందనే ఆవేదనలో ఉన్నారు. తాజా ఎన్నికల్లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సంజీవరెడ్డి పార్టీ టికెట్ ఆశించారు. దివంగత మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి జీవించి ఉన్న సమయంలోనే వీరిలో ఒకరికి టికెట్ కేటాయించాలని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కొన్ని నెలల క్రితం ఆయన మరణించారు. అనంతరం ఈ ముగ్గురు నాయకులు సైతం టికెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ముగ్గురిలో ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసి పనిచేస్తామని.. కొత్తగా పార్టీలోకి వచ్చిన కంది శ్రీనివాస్‌రెడ్డికి మాత్రం ఇవ్వకూడదని అప్పట్లోనే అధిష్టానం వద్ద స్పష్టం చేశారు. చివరి వరకు తమలో ఒకరికి కచ్చితంగా టికెట్ వస్తుందనే ఆశతో ఉన్నారు. కానీ పార్టీ అధిష్టానం మాత్రం కంది శ్రీనివాస్‌రెడ్డికే టికెట్ కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచి అసంతృప్తికి గురైన ఈ ముగ్గురు నాయకులు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఆ పార్టీ అధిష్టానం సైతం వీరికి నచ్చజెప్పిన దాఖలాలు లేవని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

స్వతంత్రంగా బరిలోకి సంజీవరెడ్డి..!

కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న దివంగత మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి అల్లుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సంజీవ్‌రెడ్డి పార్టీ టికెట్ కోసం చివరి వరకు తీవ్రంగా ప్రయత్నం చేసినా దక్కలేదు.

మిగతా..2లో...

గిరిజనుల సమస్యలను మేనిఫెస్టోలో పెట్టాలి

- ఉట్నూర్‌లో టీఏజీఎస్ రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో పెట్టాలని వ్యక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం లక్కారంలోని రాంజీ గోండు భవన్‌లో టీఏజీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి పూసం సచిన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో గిరిజన సమస్యలు అనే అంశంపై ఈ సమావేశం ఏర్పాటుచేశారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి ఆత్రం భుజంగ్ రావ్, రాజ్ గోండ్ సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెందూర్ ప్రభాకర్, తుడుందెబ్బ జిల్లా కార్యదర్శి పూర్క బాపురావు, ఆదివాసీ మహిళా సంఘం నేత ఆత్రం సుగుణ, జేఏవైఎస్ మండల అధ్యక్షులు ప్రకాష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి విజయ్, టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆత్రం తనుష్, జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు ఉయిక విష్ణు, మండల అధ్యక్షులు కనక మల్కు, కార్యదర్శి మడవి నాగోరావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన మరణాలు అరికట్టేందుకు ఉట్నూర్‌లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేసి సకల సౌకర్యాలు కల్పించాలని, సాగులో ఉన్న పోడు భూములకు హక్కుపత్రాలిచ్చి, అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బంధీగా అమలు చేయాలన్నారు. జీఓ 3ని పునరుద్ధరించి చట్టబద్ధత కల్పించి, 1/70, పీసా చట్టాలను పకడ్బంధీగా అమలు చేసి, పీసా చట్టం ప్రకారం నాన్ ఏజెన్సీలో ఉన్న గిరిజన గ్రామాలను ఏజెన్సీలో కలిపి ఉట్నూర్, భద్రాచలం కేంద్రాలుగా ఏజెన్సీ జిల్లాలు ఏర్పాటు చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడారుతున్న పూసం సచిన్

మిగతా..2లో...

ఖైదీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా జడ్జి ఎంవీ.రమేష్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఖైదీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా జడ్జి ఎంవీ రమేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సబ్ జైలులో నిర్వహించిన చట్టాలపై అవగాహన కార్యక్రమంకు సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి మనిషి జీవితంలో తప్పు చేయడం సర్వసాధారణం అని దానిని చేయడానికి వచ్చిన పరిస్థితులు తిరిగి పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. క్షణికావేశంలో చేసిన చిన్న తప్పు జీవితంలో ఎన్నో కోల్పోవడానికి కారణం అవుతుందని అన్నారు. వ్యక్తి తనపై తాను నిగ్రహం సాధించాలంటే ప్రతి రోజు మెడిటేషన్ చేయాలన్నారు. దీనివల్ల పనిపై శ్రద్ధ పెరగడంతో పాటు, తప్పు చేసే అవకాశాలు తగ్గుతాయన్నారు. జైలు జీవితం ఖైదీలో పరివర్తన తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారి ప్రేమ్ కుమార్, సిస్టర్ ఆరతి, అడ్వకేట్ రాజీవ్ రెడ్డి, లీగల్ అసిస్టెంట్ అంజనీదేవి పాల్గొన్నారు.



జర్నలిస్టులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం 13 అత్యవసర సేవల శాఖల సిబ్బందికి కల్పించింది. ఇందులో భాగంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఈ అవకాశం ఉపయోగించుకోవచ్చునని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఇ. విష్ణువర్ధన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలనుకునే జర్నలిస్టులు ఫారం 12-డి, అక్రిడేషన్ కార్డు, ఎపిక్ కార్డు జిరాక్స్ ప్రతిని జతచేసి జిల్లా కార్యాలయంలో సోమవారం సాయంత్రం 4 గంటలలోపు డీపీఆర్ఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. 12-డి ఫారంలో పేరు, మీడియా పేరు, హోదా, నియోజకవర్గం పేరు, పోలింగ్ బూత్ తదితర వివరాలు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం నవంబర్ 6, 2023

9న జిల్లా స్థాయి బాలుర కబడ్డీ ఎంపిక పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 9న జిల్లా స్థాయి అండర్ 14 బాలుర కబడ్డీ ఎంపిక పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంకోలిలో నిర్వహిస్తున్నట్టు ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కాంతారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేందుకు 1-1-2010 తర్వాత జన్మించి 48 కేజీల బరువులోపు ఉన్న బాలురు అర్హులని, ప్రతి పాఠశాల నుండి ముగ్గురు చొప్పున బాలురు హాజరయ్యేలా చూడాలని వ్యాయామ ఉపాధ్యాయులను ఆయన కోరారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు బర్త్ సర్టిఫికెట్, బోనఫైడ్ సంబంధిత వయస్సు ధృవీకరణ పత్రాలతో ఉదయం 10 గంటలకు పోటీల ఆర్గనైజర్ నాందేవ్‌కు రిపోర్ట్ చేయాలని సూచించారు.

నేటి నుండి బోగి పూజలతో దండారి ఉత్సవాలు

నవతెలంగాణ-సిరికొండ

గిరి గూడెల్లో బోగి పూజలతో దండారి ఉత్సవాలు జరుపుకోవాలని, సోమవారం నుంచి ప్రతి గూడెంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని రిమ్మ సార్మేడి అమృత్ రావ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీల అతి ముఖ్య పండుగ దీపావళి పండుగని అన్నారు. ఆదివాసీలు సాంప్రదాయ బద్దంగా గుసాడి వేషధారణ వేసే ముందు తమ సామాగ్రికి ప్రత్యేక పూజలు చేసి గుస్సాడీ వేషధారణతో నృత్యాలు చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గిరి గ్రామాల్లో సోమవారం నుంచి బోగి పండుగ ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీపీ అమృత్ రావ్, కుమురం భీం ఆశయ సాధన కమిటీ మండల అధ్యక్షుడు పాండు, ఆదివాసీ నాయకులు భీంరావ్, బాదు, బండు, రాము, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రామన్న తీరుతో పార్టీని వదలిన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ ఉద్యమ సమయంలో జోగు రామన్న కంటే ముందే బీఆర్ఎస్ పార్టీలో చేరిన తనను అడుగడుగునా అనగదొక్కేందుకు ఎమ్మెల్యే యత్నించారని కాంగ్రెస్ నాయకులు బాలూరి గోవర్ధన్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. మున్సిపల్, గ్రంథాలయ, మార్కెట్ కమిటీ, డీసీసీబీ ఛైర్మెన్ ఇలా ఏడు పదవులు ఇస్తానని మోసం చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే వైఖరి కారణంగా బీఆర్ఎస్‌ను వీడి రేవంత్ రెడ్డి సమక్షంలో కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లోకి చేరినట్టు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్, రాజులగూడ, గాదిగుడ మండల కేంద్రంతో పాటు లోకారి గ్రామాల పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మీరా శ్యాంనాయక్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సేనని శ్యాంనాయక్ ధీమా వ్యక్తంచేశారు. పార్టీ కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. నాయకులు పరసురం, విఠల్, విజయ్, నాందేవ్, రాజు, భానుదాస్, విజయ్, రాహుల్ ఉన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ఆదిలాబాద్‌తో పాటు ఇచ్చోడలోని నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు సైన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఇచ్చోడ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా. అచ్చి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇచ్చోడలో తెలుగు, ఇంగ్లీష్, బాటనీ, జువాలజీ, గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ సబ్జెక్టుల్లో ఒక్కో ఖాళీ ఉన్నట్టు తెలిపారు. ఆదిలాబాద్‌లో ఇంగ్లీష్ సబ్జెక్టులో ఖాళీ ఉందన్నారు. అభ్యర్థులు పీజీ సంబంధిత సబ్జెక్టులో కనీసం 55శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉన్నా అర్హులేనన్నారు. నెట్, సెట్, పీహెచ్‌డి కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. బోధన అనుభవం ఉన్న అభ్యర్థులు సంబంధిత ధృవపత్రం సమర్పిస్తే వెయిటేజీ ఉంటుందని తెలిపారు. మంగళవారంలోగా దరఖాస్తులు సమర్పించి, 8న డెమోకు హాజరు కావాలని సూచించారు.

అధికార పార్టీ ప్రచార వాహనం పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

అధికార పార్టీకి చెందిన ప్రచార వాహనం జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్‌లో ప్రచారం చేస్తుండగా నిబంధనలు అతిక్రమించి ప్రచారం చేస్తున్నారని కాలనీ యువత సీవిజిల్ యాప్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. వెంటనే స్పందించిన అధికారులు వాహనాన్ని మండలంలోని బాబాపూర్‌లో అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తర్వాత వాహనాన్ని వదిలేశారు. అయితే కేసు నమోదుపై వివరాలు అడగడానికి ప్రయత్నించగా పోలీసులు అందుబాటులోకి రాలేదు. ఏది ఏమైనా అధికార పార్టీకి చెందిన వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో సీవిజిల్ అప్లికేషన్ పనితీరుపై యువత సంతోషం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని మొట్లగూడ, రాంపూర్, దిగిడ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున కోనేరు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ కోనేరు వంశీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి సిర్పూర్ ఎమ్మెల్యేగా కోనేరు కోనప్పను గెలిపించాలన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి సాధించాలంటే రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, దానికి ప్రజలందరు కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. రాబోయే ప్రభుత్వం బీఆర్ఎస్‌దేనని దీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరుతున్నాయని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపెల్లి శ్రీరామారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, వైస్ ఎంపీపీ చౌదరి సురేష్, నాయకులు మధు, వెంకటి, వెంకటేశ్ పాల్గొన్నారు.



హోరా హోరీగా ప్రచారం

కౌటాల : మండలంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ మండలస్థాయి నాయకులు గడపగడపకు తిరిగి తమ గుర్తులను చూపిస్తూ తమకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. బీఆర్ఎస్ తరపున సిర్పూర్ నియోజకవర్గ అభ్యర్థి కోనేరు కోనప్పను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సర్పంచ్ వొజ్జెల మౌనీష్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, పలువురు నాయకులు కలిసి ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కోనప్పను మరోసారి ఆశీర్వదించాలని ప్రచారం నిర్వహించారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మైనారిటీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పట్ల ఆకర్షితులైన పలువురు మైనారిటీ యువత మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మద్దిమడ సర్పంచ్ అడే జంగు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు వడ్లురి మల్లేష్, పార్టీ నాయకులు అనంతరావు, గడ్డం పురుషోత్తం, కనక గోవర్దన్, ధర్మారావు, నారాయణ, మైనారిటీ సెల్ అధ్యక్షుడు సాజిద్, మైనారిటీ నాయకులు రెహమాన్, హైదర్, అఫ్జల్, ఖాసీం, సాగీర్, ఖదీర్, యువ నాయకులు ఆనంద్, సుదీర్, సంజీవ్, నరేష్, ప్రణయ్ పాల్గొన్నారు.

ఎర్ర పోచమ్మ ఆలయంలో పూజలు

నవతెలంగాణ-కౌటాల

మండలకేంద్రంలోని కంకలమ్మ ఆలయంలో వచ్చే నెల జాతర ఉన్నందున జాతరకు ముందు కంకలమ్మ గుట్ట కింద ఉన్న ఎర్ర పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా ఆదివారం ఆలయ అధ్యక్షుడు సుల్వ కళ్యాణి కనకయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లికి కావాల్సిన పూజా సామగ్రిని మండల మహిళా నాయకురాలు బండి శైలజ కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వొజ్జెల మౌనీష్, ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, నక్క శంకర్, తాళ్లపెల్లి సత్యనారాయణగౌడ్, ఉప్పుల సత్తయ్య పాల్గొన్నారు.

'చేయి'తో చెలిమికి కటీఫ్..!

(మొదటి పేజీ తరువాయి)

గత సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పొందిన గండ్రత్ సుజాత బీసీ, మహిళా కోటాలో టికెట్ వస్తుందని నమ్మకంతో ఉన్నప్పటికీ చివరకు నిరాశే ఎదురైంది. మైనార్టీలో టికెట్ వస్తుందని ఆశతో ఉన్న సాజిద్‌ఖాన్‌కు కూడా టికెట్ దక్కలేదు. దీంతో ఈ ముగ్గురు నాయకులకు కూడా టికెట్ దక్కకపోవడంతో పార్టీ అధిష్టానం తీరు పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏండ్లుగా పార్టీలో ఉన్న వారిని కాదని.. కొత్తగా వచ్చిన వ్యక్తికి టికెట్ కేటాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంజీవ్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని భావిస్తున్నారు. మిగితా ఇద్దరు నాయకులు సైతం సంజీవరెడ్డికి స్వచ్ఛందంగా మద్దతు తెలిపేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశంతోనే మూకుమ్మడిగా పార్టీకి రాజీనామాలు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ నాయకులకు ప్రతి గ్రామంలో క్యాడర్ ఉండటంతో వారంతా ఏం నిర్ణయం తీసుకుంటారోననే విషయం చర్చనీయాంశంగా మారింది. మరోపక్క ఈ ముగ్గురు కీలక నాయకులు పార్టీకి దూరం అవుతుండటం పట్ల కాంగ్రెస్ కార్యకర్తల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది. మరో పాతిక రోజుల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో తాజాగా చోటుచేసుకున్న పరిణామాలు ఎక్కడి వరకు వెళ్తాయోనని ఆ పార్టీ శ్రేణులు కలవర పడుతున్నాయి.

గిరిజనుల సమస్యలను మేనిఫెస్టోలో పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యాసంవత్సరం ప్రారంభంలో స్పెషల్ ఏజెన్సీ డిఎస్సి వేసి, ఖాళీగా ఉన్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేసి, ఆదివాసీ గ్రామాల్లో అటవీశాఖ అనుమతులు లేక ఆగిపోయిన మంచినీరు, విద్యుత్, రోడ్లు వంటి పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. సబ్‌ప్లాన్ నిధులను గిరిజనులు, గిరిజన ఆవాసాల ప్రత్యక్ష అభివృద్ధికే ఖర్చుచేయాలని, మాతృభాషలో బోధించి, జూనియర్ కాలేజీలు లేని మండలాల్లో జూనియర్ కాళాశాలలు ఏర్పాటు చేసి కాలేజీలో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించాలన్నారు. ఉట్నూర్ కేంద్రంగా గిరిజన యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేసి తరగతులు ప్రారంభించాలి. ఆశ్రమాల్లో పని చేస్తున్న సీఆర్టీలను రెగ్యులరైజ్ చేయాలన్నారు. భద్రాచలం, ఉట్నూర్ కేంద్రాలుగా నడుస్తున్న బీఈడీ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించి, రక్తహీనత నివారణకు ఆదివాసీలందరికి పౌష్టికాహారం ఉచితంగా అందించాలని, అన్ని గిరిజన గ్రామాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించి, యువతకు స్వయం ఉపాధి కింద ట్రైకార్ రుణాలు అందించేందుకు బడ్జెట్లో నిధులు పెంచాలన్నారు. ఏజెన్సీ కేంద్రాల్లో హార్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు గిరిజన అభ్యర్థులకు టీఎస్ స్టడీసర్కిల్స్ ఏర్పాటు చేసి, గిరిజన ప్రాంతాల్లో కుటీర పరిశ్రమలు, పంట ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేసి జీసీసీని బలోపేతం చేయాలన్నారు. ఆదివాసీ కళలు, భాష, ఆచారాలు, పండగలను రక్షించి గిరిజన మ్యూజియంల ఏర్పాటు చేసి, గత కాలపు సాంస్కృతిక ఆనవాళ్ళను సేకరించాలన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆ రోజున సెలవు ప్రకటించి తెగల వారీగా జనగణన చేపట్టి, మూఢవిశ్వాసాల నిర్మూలన చట్టం తీసుకువచ్చి, శాస్త్రీయభావాలను అభివృద్ధి చేయాలన్నారు.

c m y k

నవతెలంగాణ
నవ్యత కళాసాహితీ వేదిక
నిర్మల్
సోమవారం నవంబర్ 06, 2023

పురుగులమందు తాగి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-కుభీర్

పురుగులమందు తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మలేగాం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మలేగాం గ్రామానికి చెందిన మంగేవార్ పిరవ్వ(40) జీవితంపై విరక్తి చెంది పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఆదివారం ఉదయం ఎవరు లేని సమయంలో ఇంట్లో ఉన్న పురుగులమందు తాగి ఆత్మహత్య పాల్పడింది. గమనించిన చుట్టు పక్కల వారు వెంటనే భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. గత ఏడాదిలో ఇద్దరు కొడుకులు మృతి చెందడంతో అది తట్టుకోలేక, జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి మామ లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఎండీ షరీఫ్ తెలిపారు.

అసంతృప్తి వీడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

కార్యకర్తలు ఎవరూ అసంతృప్తి చెందవద్దని, బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలన్న తలంపుతో ఇక్కడికి వచ్చానని అన్నారు. ఓట్లకోసం అబద్దాలు చెప్పే నైజం తనది కాదని, తాను గెలిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా తమ పార్టీ కార్యకర్తల్లో ఎలాంటి విభేదాలు లేవని అన్నారు. పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ కుటుంబ సభ్యుడేనని, కేసీఆర్‌ను మూడో సారి సీఎంగా గెలిపించాలన్న లక్ష్యంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-నిర్మల్

సోన్ మండలం కడ్తాల్ గ్రామానికి చెందిన హిందూ సేన యూత్ సభ్యులు, జాఫ్రాపూర్ గ్రామానికి చెందిన నాయకులు, పట్టణంలోని ఖురాన్‌పేట్, పింజరిగుట్టకు చెందిన మైనార్టీ యువకులు, లక్ష్మణచాంద మండలానికి చెందిన వడ్డెర కులస్తులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ మంత్రి, నిర్మల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సమక్షంలో జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. పార్టీలో పని చేసిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖానాపూర్ నియోజకవర్గ యాదవ సంఘం కార్యవర్గ ఎన్నిక

నవతెలంగాణ-కడెం

మండలంలో కేంద్రంలోని రామాలయంలో ఆదివారం ఖానాపూర్ నియోజకవర్గ యాదవ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎట్టెం దేవన్న, ప్రధాన కార్యదర్శిగా రాపల్లి రవి, ఉపాధ్యక్షులుగా గోట్ల రాజేష్ యాదవ్, కాసావేని శ్రీనివాస్, కోశాధికారి భరత్, గౌరవాధ్యక్షులుగా తోట్ల రాజమౌళి, లొద్రె మనోహర్, జాయింట్ సెక్రటరీ సూర్యకాంత్ యాదవ్, కార్యవర్గ సభ్యులు దాసరి కృష్ణమూర్తి యాదవ్, రాజ మల్లయ్య, పులివేణి సత్యనారాయణ, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కన్వీనర్ జక్కుల నవీన్, దాసరి పోషన్న, సంఘ శ్రీనివాస్, ఎర్రన్న, సంఘ చిన్న గంగన్న, ఆవుల రాజున్న, మూడిక శ్రీనివాస్, సందవేణి నర్సయ్య, పోచమల్లు, మల్లేష్, యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికలు బహిష్కరించొద్దు

● గంగాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులు



గంగాపూర్, కుర్రతండ, రాణిగూడ గ్రామస్తులతో సమావేశం నిర్వహించిన రిటర్నింగ్ అధికారులు

నవతెలంగాణ-కడెం

మండలంలోని గంగాపూర్ గ్రామాన్ని ఆదివారం ఉట్నూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జివాకర్ రెడ్డి, నిర్మల్ నియోజవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రత్నకళ్యాణి మండల స్థాయి అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా గంగాపూర్, కుర్ర తండా, రాణిగూడ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మూడు జీపీల ఓటర్లు ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలను బహిష్కరించవద్దని అధికారులు కోరారు. అలాగే కడెం వాగుపై వంతెన నిర్మాణం, రోడ్డు సౌకర్యం విషయంపై ఈనెల 15న జిల్లా కలెక్టర్‌చే స్థానిక ప్రజా ప్రతినిధులకు మాట్లాడిపిస్తామని అన్నారు. సమస్య పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని అధికారులు తెలిపారు. దీంతో మూడు జీపీ ల ప్రజలు, ప్రజాప్రతినిధులు తాము అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సహకరిస్తామని అన్నారు. పోలింగ్ అధికారులకు ఇకనుంచి అడ్డుకోబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడెం మండల తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ ఉపేందర్, ఖానాపూర్ సీఐ మోహన్, బీఎల్ఓలు, సూపర్‌వైజర్, ఫకీర నాయక్‌తో పాటు స్థానిక పంచాయతీ కార్యదర్శులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు వివరాలు నమోదు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యయ పరిశీలకులు కేవిం శ్రేయాస్, జిల్లా ఎన్నికల అధికారి

నవతెలంగాణ-నిర్మల్

జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా వ్యయ పరిశీలకులు కెవిం శ్రేయాస్ అన్నారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమవేశంలో వ్యయ పరిశీలకులు కెవిం శ్రేయాస్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఆదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మూడు నియోజక వర్గాల వ్యయపరిశీలన అధికారులతో కలిసి నోడల్ అధికారులు, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వీడియో సర్వే లైన్స్, అకౌంటింగ్ టీం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాల వారిగా మంచి పనితీరు కనబరుస్తున్నారని అభినందించారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీమ్‌లు సమన్వయముతో ఎన్నికల విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఎస్ఎస్‌టి, వీఎస్‌టి ఎస్ఎస్‌సీ అకౌంటింగ్ టీమ్ సభ్యులు సమర్థవంతంగా బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. అకౌంటింగ్ టీమ్ సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్లు నమోదు చేయాలన్నారు. ర్యాలీలు సమావేశాలు నిర్వహించిన పార్టీ ప్రచార ఖర్చులు నిర్వహించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. కరపత్రాలు పోస్టర్లు ఫ్లెక్సీలు ముద్రించినట్లు, ప్రింటర్ ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రాతినిధ్య చట్టం 127-ఏ ప్రకారం నిబంధనలు పాటించాలని అన్నారు. ఎంసీఎంసీ ద్వారా ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం విడుదల చేసిన రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం నమోదు చేయడం జరగాలన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా రోజువారి దినపత్రికలలో వచ్చే పెయిడ్ న్యూస్‌పై దృష్టి సారించాలని సోషల్ మీడియాపై ప్రత్యేకంగా నిఘా ఉండాలన్నారు. ఓటర్లను ప్రలోభపరిచేలా డబ్బు మద్యం పంపిణీ ఫ్లయింగ్ స్క్వాడ్లు ఎస్ఎస్‌టి తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. బ్యాంకు లావాదేవీలు రూ.10 లక్షల కంటే మించి నగదు, జమ, ఉపసంహరణ, ఆన్లైన్ ద్వారా మల్టిపుల్ లావాదేవీలపై పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని టీమ్‌లు అప్రమత్తతో పని చేయాలని, సీవిజిల్ యాప్, పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాలకు సంబంధించి 19 మండలాలకు పీఓ, ఏపీఓలను నియమించడం జరిగిందని, ఎస్‌టీపీ గ్రీవేన్స్ టీమ్ ద్వారా సీజ్ చేసిన డబ్బు, మద్యం, ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందిగా అమలు చేస్తున్నట్లు వివరించారు. ఓటరు అవగాహన పై స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం, ఎంసీసీ నియమనిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రతిరోజు అభ్యర్థుల ఎన్నికల ఖర్చు నమోదు నివేదికలను సకాలంలో అందించాలని ఆదేశించారు. స్టాటిక్ సర్వేలెన్స్ బృందాల వద్ద 24 గంటల పాటు వీడియోగ్రఫీ అందుబాటులో ఉండాలని, స్టాటిక్ సర్వేలెన్సు చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటల పాటు పని చేయాలని, ఏదైనా ఇబ్బంది ఎదురైతే తెలియజేయాలని అన్నారు.

బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-ముధోల్

బీఆర్ఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ అన్నారు. ఆదివారం మండలంలోని ముద్గల్, న్యూముద్గల్, సరస్వతినగర్, పిప్రి, గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ముధోల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, ముద్గల్ సర్పంచ్ రాంచందర్, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, ఎంపీటీసీలు బండారి గంగాధర్, ఆత్మస్వరూప్, నాయకులు రవీందర్‌రెడ్డి, పోతన్నయాదవ్, మురళీ, నరేష్ యాదవ్, విఠల్ యాదవ్, రవి, మరీభా పాల్గొన్నారు.



ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

11న విశ్వరూప మహాసభ విజయవంతం చేయాలి



ఇచ్చోడలో కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-ఇచ్చోడ

ఈ నెల 11న మాదిగల విశ్వ రూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్లేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విశ్వరూప కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న మాదిగ ఉపకులాల ప్రజలకు సంక్షేమ రాజకీయ విద్య ఉపాధి రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రిజర్వేషన్ ఫలాలు సమాన పంపిణీ జరగడం లేదని, దీంతో అన్ని రంగాల్లో వెనుకబాటు గురవుతున్నామన్నారు. ఐక్యతను చాటేల మాదిగ ఉపకులాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కుడల స్వామి, ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్, జిల్లా కార్యదర్శి జన్నారపు సాయి, పట్టణ అధ్యక్షులు దుబ్బాక చందు, ఎంఎస్పీ సీనియర్ నాయకులు కల్లేపల్లి రాజు, జిల్లా కోకన్వీనర్ పాసుల శ్రీకాంత్, కొత్తూరి సాయిరాం, నేదురు నరేష్, కల్లేపల్లి మహేష్, ఆరెపల్లి పవన్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ రూరల్ : మావల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్, మండల బాధ్యులు రామెల్లి శ్రీకాంత్‌తో కలిసి మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. మాదిగల శక్తిని ప్రపంచానికి చాటి చెప్పే విధంగా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్, ప్రచార కార్యదర్శి రొడ్డ రాజశేఖర్, మామిడిపల్లి సురేష్, కంపెల్లి సుదర్శన్, గాలిపెల్లి నాగన్న, ఉల్లంల ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.

నార్నూర్ : ఈనెల 11న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపెల్లి నవీన్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో కలసి సభ కరపత్రాలను విడుదల చేశారు. సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి హాజరవుతున్నట్లు తెలిపారు. పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, శ్రీకాంత్, శ్రీనివాస్, కవిత, సుశీల, పవిత్ర, అనిత, మీనా ఉన్నారు.



నార్నూర్‌లో కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తండ్రి కోసం తనయుడి ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎన్నికల నేపథ్యంలో కుటుంబ సభ్యులు అభ్యర్థుల తరపున జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రజల్లో ఉంటూ వారికి అభ్యర్థి గెలుపులో తమవంతుగా సహకారం అందిస్తున్నారు. తండ్రి ఎమ్మెల్యే రామన్న కోసం తనయుడు మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ ప్రచారం జోరుగా చేపట్టారు. ఆదివారం పట్టణంలోని రవీంద్రనగర్, శాంతినగర్, మసూద్‌నగర్ కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తండ్రి కోసం తనయుడు ఇలా ప్రచారం చేయడంతో ప్రజలు కూడా మద్దతు తెలుపుతున్నారు. తనయుడిలా కాకుండా పార్టీ కార్యకర్తగా తండ్రి గెలుపుకు ముందుకు వస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ రాజు, పట్టణ అధ్యక్షులు అజయ్, మోబిన్, సాజిదొద్దీన్, బొడగం మమత, సురేఖ, పర్వీన్, రాము, గాజు రాథోడ్ పాల్గొన్నారు.



ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-తాంసి

అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. వన్నెల అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని వడ్డాడి నుంచి జామిడి గ్రామం వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటి కార్డులను అందిస్తు చేతి గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. గ్రామాల్లో మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కేవలం పార్టీ కార్యకర్తలకు పని చేసిందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు, నిరుపేద కుటుంబాల కోసం ఆరు సూత్రాలతో మేనిఫెస్టోను విడుదల చేసిందన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలన్నారు.వడ్డాడి గ్రామానికి చెందిన వివిధ పార్టీల యువకులు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సంతోష్, నరేష్, హన్మండ్లు, గంగారెడ్డి, నారాయణ, వినోద్ రెడ్డి, రజావలి, రాంరెడ్డి, కిషన్ ఉన్నారు.

ఐదు అడుగుల ఎత్తులో బతుకమ్మ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ నిమజ్జన వేడుకలు శనివారం రాత్రి వైభవంగా జరిగాయి.



ఇందులో భాగంగా పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో ప్రతి ఏటా పెద్ద బతుకమ్మను తయారు చేసి వేడుకలను నిర్వహిస్తారు. బతుకమ్మ గద్దె ఏర్పాటు చేసినప్పటికే నుండి వెళ్లే వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆటపాటలతో సందడి చేస్తారు. ఈ సంవత్సరం కూడా నిమజ్జనం రోజు ఐదు అడుగుల ఎత్తులో తీరొక్కపూలతో బతుకమ్మను తయారు చేశారు. మహిళలు, యువకులు, చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి అందంగా తీర్చిదిద్దారు. అనంతరం డీజే ఆటపాటలతో చిందులేస్తూ కోలాలు ఆడుతూ సందడి చేస్తూ అలరించారు. సమీప వాగులో 'వెళ్లి రా గౌరమ్మ'అంటూ నిమజ్జనం చేశారు.

8న జిల్లాకు టీపీపీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాక

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రానికి 8న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రానున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డికి మద్దతుగా జిల్లాకు రానున్నట్టు పేర్కొన్నారు. అదే రోజు పట్టణంలోని డైట్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొంటారు. బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లును ఆదివారం కాంగ్రెస్ నాయకులు బాలురి గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్, షకీల్, రవి పరిశీలించారు.



ధర్మసమాజ్ పార్టీ గడప గడప ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మావల మండల కేంద్రంలో ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థి అగ్గిమల్ల గణేష్ మహారాజ్ గడపగడప ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లకు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈసారి ధర్మసమాజ్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. విద్య, వైద్యం, 4 గదుల రూంతో ఇల్లు, ఉపాధి, రైతులకు నెలనెల జీతం, ప్రతి మండలానికి దళిత పోలీస్ స్టేషన్, ప్రతి చిన్నసన్న కారు రైతుకు నీటితో పండించే ఒక ఎకరం భూమి, ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీలకు 25 వేల షాపులు కట్టిస్తామని తమ మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు గణేష్ మహారాజ్ తెలిపారు. బహుజన రాజ్యాధికారం కోసం బీఎస్పీ ఉద్యమిస్తుందన్నారు. టార్చ్ లైట్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ చక్రవర్తి, రాజీవ్ మహారాజ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

నవతెలంగాణ-తలమడుగు

పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ అమలు చేసిన పథకాలే తమను గెలిపిస్తాయని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మండలంలో బోథ్ అభ్యర్థి అనిల్ జాదవ్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దొంగ పార్టీలేనని అన్నారు. నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన రైతులపై ట్రాక్టర్లతో తొక్కించిన ఘనత బీజేపీ ప్రభుత్వానికి ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి రైతులకు మూడు గంటలు విద్యుత్తు సరిపోతుందని వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. అనిల్ జాదవ్ మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి, ఎంపీ సోయం బాపూరావు సోయిలేక మాట్లాడుతున్నారన్నారు. తనపై చేసిన ఆరోపణలను 24 గంటల్లో నిరూపిస్తే నామినేషన్ వేయనని సవాల్ చేశారు. ఎంపీ నిధులతో కొడుకు పెళ్లి, ఇల్లు కట్టుకోవడం తప్ప ప్రజలకు ఏమి చేయలేదన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీ సంఘం మండల నాయకులు మేకల రవికాంత్ యాదవ్, పిడుగు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో లింగి, లచ్చంపూర్ సర్పంచులు జంగాల రేవతి పోచన్న, రాధా మనోహర్, కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ వామన్, పాఠశాల విద్య కమిటీ చైర్మెన్, వార్డ్ మెంబర్ నేతల గంగన్న, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మెన్ ఆసం రవి, లింగి ఉపసర్పంచ్ దయాకర్ బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నగేష్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, బీంపూర్ జడ్పీటీసి సుధాకర్, నాయకులు వెంకటేష్, కిరణ్, వసంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్, చంద్రకాంత్, గ్రామ సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, రత్నాపూర్ సర్పంచ్ రాంబాయి, గోక జీవన్ రెడ్డి, కేదరేశ్వర్ రెడ్డి, రాజమల్లు పాల్గొన్నారు



డీఎస్పీ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ -ఆదిలాబాద్ అర్బన్

ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ)లో రోజురోజుకీ వివిధ సంఘాల నాయకుల చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో గిరిజన సంఘ నాయకుడు ప్రభాస్ జాదవ్ పార్టీలో చేరగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గణేష్ మహరాజ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ చేస్తున్న ధర్మ యుద్ధంలో ఆదివాసి, గిరిజనులు కలిసి రావాలని కోరారు. అగ్రకుల పార్టీలను నమ్మి దళిత గిరిజన బీసీ జాతులు మోసపోతున్నాయని, అగ్రకుల పార్టీల సిద్ధాంతం ఒకటేనని అన్నారు. పీడిత వర్గాలన్నీ ఏకమై పేదల రాజ్య సాధన కోసం తమ పార్టీతో కలిసి రావాలన్నారు. పార్టీని ఈ ఎన్నికల్లో గెలుపించేల ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బడుగుబలహీన వర్గాలకు మోసం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌లకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుస్మిత, శ్రీవాణి, మహేష్, రాజీవ్, ఓమన్న, తిరుపతి, నవీన్, విరల్, ప్రమోద్, ప్రశాంత్, సంతోష్, విను కుమార్, రవి, మధు పాల్గొన్నారు.



ఆరు గ్యారెంటిలే గెలిపిస్తాయి

నవతెలంగాణ-నార్నూర్

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటిలే పార్టీని గెలిపిస్తాయని ఎమ్మెల్యే అభ్యర్థి శ్యామ్‌నాయక్ అన్నారు. ఆదివారం గాదిగూడ మండలంలోని పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరగా కండువ కప్పి ఆహ్వానించారు. రాజులగూడ గ్రామంలోనీ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వస్తే ముందు రుణమాఫీ చేస్తామన్నారు. కార్యకర్తలు పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటి కార్డులను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవ్‌రావ్ లోఖండే, షేక్ ముక్తార్, దిగాంబర్, రమేష్, రాథోడ్ యశ్వంత్‌రావ్, కరీం ఖాన్, శివాజీ పటేల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టణంలో ఎన్నో అభివృద్ధి పనులను చేశాం

నవతెలంగాణ-నిర్మల్

పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దామని మంత్రి, నిర్మల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆదివారం పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. పట్టణంలోని మోచి సంఘ సభ్యులతో సమావేశం అయ్యారు. మోచి సంఘ భవనానికి గతంలో రూ.20లక్షలు నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. అభివృద్ధి చేస్తున్న వారిని ప్రజలు గుర్తించాలని అన్నారు. ఎన్నికల సమయంలో హడావుడి చేస్తున్న వారిని దూరం పెట్టాలని తెలిపారు. అనంతరం నాయుడివాడ చౌరస్తా వద్ద ప్రచారం నిర్వహించారు. నాయుడివాడలో వివిధ కుల సంఘాలకు చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రచారంలో మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఎర్రవోతు రాజేందర్, పార్టీ పట్టణ అధ్యక్షులు మారుగొండ రాము, మున్సిపల్ మాజీ చైర్మెన్ అప్పాల గణేష్, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మరోసారి అవకాశం ఇవ్వాలి

నవతెలంగాణ-ముథోల్

ఈ ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ముథోల్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ ఎజాజుద్దీన్‌తో పాటు, చించాల మాజీ ఎంపీటీసీ లక్ష్మన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్థానిక నయాబాది నుంచి భారీ ర్యాలీతో, వచ్చి మాజీ ఎంపీపీ బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నానని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముథోల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు విలాస్ గాదేవార్, భైంసా మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పిప్పెర కృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, మాజీ పీఏసీఎస్ఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, నాయకులు రవింధర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పోతన్నయాదవ్, రోల్ల బాలాజీ, మానిక్‌దాస్, షమిము పాల్గొన్నారు.

మీడియా కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-నిర్మల్

ఎన్నికల వ్యయ పరిశీలకులు కేఎం శ్రేయాస్ ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల పెయిడ్ న్యూస్, అడ్వర్టైజ్ మెంట్‌ల రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆనంతరం ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసి 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీవిజల్ యాప్, సోషల్ మీడియా మానిటరింగ్, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్, ఎంసీఎంసీ కమిటీ పనితీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీపీఆర్వో తిరుమల, సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీలో పలువురి చేరిక

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని అగర్‌గూడ గ్రామానికి చెందిన యువకులు బీఎస్పీ నాయకులు బిట్టు శ్రీనివాస్, సిడాం గణపతి ఆధ్వర్యంలో ఆదివారం బీఎస్పీలో చేరారు. బీఎస్పీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపుకు పాటుపడాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు దేవాజీ, నాయకులు కామెర బాబాజీ, సతీష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను మూడోసారి దీవించాలి

నవతెలంగాణ-రెబ్బెన

అన్ని వర్గాల అభివృద్ధికి, సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న బీఆర్ఎస్‌ను రాష్ట్రంలో ప్రజలు మూడోసారి దీవించాలని, ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ జుమ్డి సౌందర్య ఆనంద్ అన్నారు. ఆదివారం తక్కళ్లపెల్లి గ్రామపంచాయతీలోని రోళ్లపాడు, నక్కలగూడ, పుంజుమేరగూడ గ్రామాల్లో ఇంటింటికి బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను గడపగడపకు వెళ్లి క్లుప్తంగా వివరిస్తూ అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం అందించని సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేముర్ల సంతోష్, మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మెన్ కార్నాదం సంజీవ్, వైస్ చైర్మెన్ రంగు మహేష్, మాజీ జెడ్పీటీసీ ఆజ్మీర బాబురావు, ఎంపీటీసీ పెసరు మధునయ్య, నంబాల సర్పంచ్ చెన్న సోమశేఖర్, బీఆర్ఎస్ నాయకులు చిరంజీవిగౌడ్ పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-లోకేశ్వరం

ముథోల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి గెలుపుకోసం మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు విస్తృతంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ముందుగా గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలిత భోజన్న ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల మేనిఫెస్టో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను అందజేశారు. బీఆర్ఎస్ గెలుపుతోనే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని తెలిపారు. కారుగుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు భుజంగరావు పటేల్, స్థానిక సర్పంచ్ సౌజన్య కపిల్, సర్పంచులు వెంకట్‌రావు, సాయన్న, భీంరావు, ఎల్లన్న, దిగాంబర్, రమణారెడ్డి, ముత్తగౌడ్, శేఖర్‌రెడ్డి, ముత్తన్న, ఎంపీటీసీలు సాయ రెడ్డి, గంగాధర్, అనిల్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, పీఏసీఎస్ డైరెక్టర్ సుధీర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దడిగే రవి, మాజీ ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సుధాకర్, గంగారావు, విజయ్‌రావు, నాగరావ్, రాజు, సవీన్, ఫనిల్ రావు, రసూల్ పాల్గొన్నారు.



బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డిసెంబర్ 4న చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

● వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బొప్పని పద్మ పిలుపు



నవతెలంగాణ-నిర్మల్

డిసెంబర్ 4న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బొప్పని పద్మ పిలుపునిచ్చారు. ఆదివారం దళిత సమ్మిట్ సదస్సును జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సదస్సుకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బొప్పని పద్మ మాట్లాడుతూ దళితుల, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలచే మూడు కోట్ల సంతకాల సేకరించి, రాష్ట్రపతికి ఇవ్వనున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలన్నారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ఎన్‌రెడ్డి, దళిత సంఘం సీనియర్ నాయకులు మాల మహానాడు జిల్లా కార్యదర్శి బొడ్డు లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు ఏ రాజేశ్వర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రంజిత్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు డాకూర్ తిరుపతి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్య, కేవీపీఎస్ జిల్లా కన్వీనర్ డి.పోశెట్టి, సీఐటీయూ జిల్లా నాయకులు మురళీమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తిమ్మాపురం ముత్తన్న, నిర్మల్ డివిజన్ కన్వీనర్ బరుకుంట గంగారాం, ఖానాపూర్ సబ్ డివిజన్ నాయకులు మునేసుల స్వామి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భీంరావు, చంద్రం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బి.ప్రసాద్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా కృషి చేస్తేనే విజయం

నవతెలంగాణ-తాండూర్

కాంగ్రెస్ నాయకులంతా కలిసికట్టుగా కృషి చేస్తేనే పార్టీకి విజయం సాధ్యమవుతుందని ఏఐసీసీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మోహన్ జోషి అన్నారు. ఆదివారం మాజీ ఎంపీ గడ్డం వివేక్, కాంగ్రెస్ అభ్యర్థి వినోద్‌లతో కాంగ్రెస్ అసంతృప్తి నాయకుల సంప్రదింపుల పర్వంలో భాగంగా బెల్లంపల్లి కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడిన నాతారి స్వామి ఇంటిలో నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ అంతర్గత కలహాల వల్ల ప్రత్యర్థి వర్గానికి లాభం చేకూరుతుందని దానివల్ల పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే నాయకులకు పార్టీలో అవకాశాలు కల్పిస్తామని తెలిపారు నాయకులు కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ మత్తమారి సూరిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు తోంగల మల్లేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు గేల్లి జయరాం యాదవ్, సిలువేరు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఫ్జల్ బాయ్, మాజీ ఫ్లోర్ లీడర్ కటకం సతీష్, మాజీ ఎంపీపీ సుధమల్ల వెంకట్, తాండూర్ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, ధరణి సత్యనారాయణ, మునిమంద రమేష్, సీనియర్ నాయకులు వేమనపల్లి సంతోష్, కన్నేపల్లి నర్సింగ్ రావు పాల్గొన్నారు.



బజ్జీలు వేస్తాం... ఓట్లు అడుగుతాం...



ఓటరు నాడి పట్టేందుకు బజ్జీలు వేస్తాం.. ఓట్లు అడుగుతామాని కాంగ్రెస్ నాయకురాలు కూచాడి మాధురి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం స్థానిక బీమన్న స్వామి దేవాలయంలో ప్రత్యేకపూజ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో వినూత్నంగా ఓట్లు అభ్యర్థించారు. స్థానిక హోటల్‌లో బజ్జీలు వేస్తూ కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరిరావుకు ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈటెల శ్రీనివాస్, ఒడ్నాల రాజేశ్వర్, అట్ల రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, అట్ల రవీందర్ రెడ్డి, సమ్మెట రవి, నగేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-లక్ష్మణచాంద

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
సోమవారం నవంబర్, 06, 2023

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని ఒడ్డుగూడ గ్రామ సమీపంలో బైకు అదుపుతప్పి వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై సనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గెర్రె గ్రామానికి చెందిన కామెర తిరుపతి(31) శనివారం బెజ్జూర్ మండలంలోని కుకుడ గ్రామంలో బంధువుల ఇంటిలో దశదినకర్మ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తున్న క్రమంలో ఒడ్డుగూడ సమీపంలో బైకు అదుపుతప్పి క్రిందపడి అక్కడికక్కడే మృతిచెందినట్టు పేర్కొన్నారు. మృతుడి తండ్రి కామెర మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.


కామెర తిరుపతి(ఫైల్)

వారసంతలో హోరా హోరీ ప్రచారం

- ఆదిపత్యం కోసం రెండు పార్టీల ప్రచారం



నవతెలంగాణ - బెజ్జూర్

మండలకేంద్రంలోని వారసంతలో బీఎస్‌పీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హోరా హోరీగా ప్రచారం నిర్వహించారు. రెండు పార్టీలకు సంబంధించిన కార్యకర్తలు, నాయకులు ర్యాలీలు నిర్వహిస్తూ మైకులతో హోరెత్తించారు. ఒక విధంగా రెండు పార్టీలు గొడవ పడుతాయా అనే పరిస్థితికి వెళ్లింది. దీంతో కౌటాల సీఐ సాదిక్‌పాషా, బెజ్జూర్ ఎస్సై విక్రమ్ ఆధ్వర్యంలో ఇరు పార్టీలు గొడవ పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. బీఆర్ఎస్ ప్రక్కనే బీఎస్‌పీ కార్యకర్తలు నృత్యాలు చేస్తూ కవ్వింపులకు పాల్పడ్డారు. ఇరు పార్టీలు సమన్వయం పాటించే విధంగా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో సుమారు గంట పాటు వారసంతలో ఇరు పార్టీల మైకుల హోరెత్తించాయి. ఏ పార్టీకి సంబంధించిన పాటపై నృత్యాలు చేస్తున్నారో ఎవరికి అర్థం కానీ పరిస్థితి నెలకొంది. తమ బలబలాలను చూపించేందుకు బీఆర్ఎస్, బీఎస్‌పీ కార్యకర్తలను సంతలోకి తీసుకొచ్చాయి. ఎన్నికలు ఇంకా 25 రోజులు ఉండగానే ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. బెజ్జూర్‌లో ఎన్నికలకు మరో మూడు వారసంతలు ఉండగా వారసంతలో ఇదే హోరు కనబడే పరిస్థితి ఉంది.

శాంతి స్థాపనకు బుద్ధుని బోధనలు తోడ్పడతాయి

- బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యశ్వంత్ రావు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సమ సమాజ నిర్మాణం కోసం, శాంతి స్థాపన కోసం బుద్ధుని బోధనలు ఎంతగానో తోడ్పడతాయని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మహాత్మా యశ్వంత్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని ఇచ్చి, మానవ కేంద్రీకృతమైన సమాజాన్ని నిర్మించిన గౌతమ బుద్ధుడు బోధించిన బోధనలు సదా ఆచరణీయమని అన్నారు. బుద్ధుని పంచశీల సూత్రాలు పాటిస్తూ శాంతిమయమైన జీవితాలు గడపాలన్నారు. సమ సమాజ నిర్మాణం కోసం బుద్ధుని బోధనలు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.రాజేశ్వర్, జిల్లా అధ్యక్షులు మహోల్కర్ అశోక్, ప్రధాన కార్యదర్శి దుర్గం ఇస్తారి, కోశాధికారి దుర్గం తిరుపతి, ఆసిఫాబాద్ సెంటర్ కమిటీ అధ్యక్షులు జాడి బాపు, లుంబిని దీక్ష భూమి అధ్యక్షులు ముంజం మనోహర్, మంచిర్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ కుమార్, రత్నం బాపు రావ్, వైస్ ప్రెసిడెంట్ రాము జాడి, కాగజ్ నగర్ డివిజన్ సెక్రటరీ పెరుగు గణేష్, వివిద గ్రామాల నుంచి వచ్చిన బౌద్ధ ఉపాసకులు, ఉపాసికలు పాల్గొన్నారు.

మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలి

- సిర్పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప



నవతెలంగాణ-బెజ్జూర్

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి అందరు కృషి చేయాలని సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప అన్నారు. ఆదివారం మండలంలోని సోమిని, మొగవెల్లి, సుశ్మీర్ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు గ్రామాల్లో డప్పుచప్పుళ్లతో ఎమ్మెల్యే కోనప్పకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సోమిని గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రతి ఇంటికి పథకాలు అందుతున్నాయన్నారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడడమే ధ్యేయమన్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి సిర్పూర్ ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సకారాం, జడ్పీటీసీ పుష్పలత, ఎంపీటీసీ శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసులు ఐకమత్యంగా ఉండాలి

- ఎంపీపీ మోతీరాం, జడ్పీటీసీ ద్రుపత బాయి



నవతెలంగాన-కెరమెరి

ఆదివాసులు ఐక్యమత్తంగా ఉండాలని ఎంపీపీ పెందూర్ మోతీరాం, జడీటీసీ సెడ్మకి ద్రుపత బాయి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆదివాసీ పోరాట యోధుడు కుమురంభీం 83వ వర్ధంతి వారోత్సవాల భాగంగా ఆదివాసీ భవనంలో కుమురంభీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదివాసి సంప్రదాయ పద్ధతిలో జెండాకు ప్రత్యేక పూజలు చేసి, జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసులు ఐకమత్యంగా ఉన్నప్పుడే సమస్యల పరిష్కారానికి అవకాశం ఉంటుందన్నారు. ఆదివాసీ సంఘాల నాయకులు బొజ్జిరావు, కుసుంరావు సోము, దందు, జలపతి, రఘునాథ్, చందన్, పెందోర్ శ్రీనివాస్, భీంరావు రాము, ప్రభాకర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శం

- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి అన్నారు. పార్టీ కార్యాలయంలో గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షుడు భాను ప్రసాద్‌తో పాటు పెద్ద ఎత్తున యువత పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో దశాబ్ది కాలంలోనే శతాబ్ది కాలాల అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం కొన్ని కోట్ల చేప పిల్లలు పంపిణీ చేసి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడిందన్నారు. అనేక పథకాల ద్వారా కులాల వారికి చేయూతనిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ కులాలు, మతాలు చూడని పార్టీ తమదేమన్నారు. సంపూర్ణంగా మద్దతు తెలిపినందుకు గంగపుత్ర సంఘాల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిగేల మల్లిఖార్జున్, సింగల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, గంగ పుత్ర టౌన్ ప్రెసిడెంట్ సురేష్, కార్యదర్శి యాదగిరి, శ్రీనివాస్, దత్తు పాల్గొన్నారు.

రూ.రెండు లక్షల నగదు సీజ్

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రూ.రెండు లక్షల నగదు పట్టుబడినట్టు సీఐ శ్రీనివాస్ తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు చెందిన టి రవీందర్ చంద్రాపూర్ నుంచి తెలంగాణలోని వేములవాడకు వెళ్తుండగా వాహనాన్ని తనిఖీ చేయగా రూ.రెండు లక్షల డబ్బులు పట్టుకున్నట్టు, పట్టుకున్న నగదుకు ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసినట్టు సీఐ పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
సోమవారం నవంబర్, 06, 2023

ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి

నవతెలంగాణ-జన్నారం

ఎన్నికలు సజావుగా జరగటానికి ప్రజలు సహకరించాలని మంచిర్యాల ఏసీపీ తిరుపతిరెడ్డి, లక్సెట్టిపేట సీఐ కృష్ణ, జన్నారం ఎస్సై సతీష్ అన్నారు. ఆదివారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసులను సంప్రదించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. అసాంఘిక శక్తులకు గ్రామాల్లో చోటు ఇవ్వకూడదన్నారు. పోలీసులు ప్రజల కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు.

కార్యక్రమంలో జన్నారం పోలీసులు, కొత్తపేట బంగారు తండా, హాస్టల్ తండా, గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

కుమురంభీం ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-జన్నారం

కుమురంభీం ఆశయ సాధనకు కృషి చేయాలని జన్నారం రాయిసెంటర్ అధ్యక్షుడు



ఆత్రం రామ్‌షా, తుడుందెబ్బ మండల అధ్యక్షుడు రాయి సింగం కాళీ అన్నారు. ఆదివారం మండలంలోని ఇందన్ పల్లి చౌరస్తా వద్ద ఏర్పాటుచేసిన కుమురంభీం విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుని అడుగుజాడల్లో నడవాలని సూచించారు. విగ్రహాన్ని ప్రతిష్టించడానికి సహకరించిన పూర్ణచంద్రరావు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసి సంఘ నాయకులు మరసకోల వసంత, తుంబరం సౌజన్య, పవన్, ధర్మ, మడావి జంగు, సోనేరావు, రాజేష్, శివ, రాకేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-లక్షెట్టిపేట

కాంగ్రెస్ నాయకులు ఆదివారం లక్షెట్టిపేట 1వ వార్డులో అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికి ఉపయోగపడేలా మేనిఫెస్టో ఉందన్నారు. కార్యకర్తలు క్షేత్రస్థాయిలో 6 గ్యారంటీలపై వివరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ స్వామి, మాజీ సర్పంచ్ రామలింగు, వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి'

నవతెలంగాణ-జన్నారం

నేతకాని మహర్ కులస్తులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు దుర్గం శేఖర్, బోర్లకుంట ప్రభుదాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నేతకాని సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. నేతకానిలకు ప్రభుత్వాలు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటుచేయాలన్నారు. అన్ని పార్టీలు నేతకాని కులస్తులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలన్నారు. గెలిచిన పార్టీలు నేతకాని కులస్తులను గుర్తించి నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి రాజేశ్వర్ విద్యార్థి సంఘ నాయకుల సాయిని ప్రసాద్, జాడి రాజిరెడ్డి, దుర్గే నారాయణ, జునుగురి మల్లయ్య, రూబేన్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో భారీగా యువకుల చేరిక

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

క్యాతనపల్లిలోని చెన్నూరు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాల్క సుమన్ స్వగృహంలో ఆదివారం మండలంలోని యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. పులిమడుగు, అందుగులపేట, బొక్కలగుట్ట, ఊరు మందమర్రి, నార్లపూర్ గ్రామాలకు చెందిన సుమారు 300 మందికిపైగా యువకులకు బాల్క సుమన్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బాల్క సుమన్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్నారంలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-జన్నారం

మండలం పాతపొన్కల్ గ్రామంలో ఎంపీపీ సరోజన ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ కారు గుర్తుకు ఓటు వేసి



భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు చదివి వినిపిస్తూ కరపత్రాలు అందించారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతాయ అన్నారు. చేసిన అభివృద్ధిని ప్రజలకు గ్రహించాలన్నారు. మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయామని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూడా వారి సహకారం అందిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాక్కు భూమేష్, అధికార ప్రతినిధి భరత్ కుమార్, ఉపసర్పంచి శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మతోన్మాద పార్టీలను ఓడించండి

నవతెలంగాణ-తాండూర్

మతోన్మాద పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి టి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బెల్లంపల్లి డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో అపారమైన ఖనిజ సంపద, అనేక ఆర్థిక వనరులు ఉన్నప్పటికీ పేదరికం రాజ్యమేలుతుందన్నారు. పాలకులు అనుసరిస్తున్న విధానాల వల్ల పేదలు పేదలుగానే మిగిలిపోతున్నారని తెలిపారు. జాతీయ సంపదను కార్పోరేట్లకు కట్టబెట్టడం కోసం రాజకీయ పార్టీలు నామమాత్రపు చట్టాలను ప్రవేశపెట్టి కూడా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవరిస్తున్నాయని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుకార్పొరేటర్ల చేతిలో కీలుబొమ్మలుగా మారాయన్నారు. రాజకీయ పార్టీలు కులం మతం మతోన్మాదాన్ని అడ్డం పెట్టుకొని రకరకాల ప్రలోభాలతో ఓట్ల కోసం ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. ప్రజలు ఆలోచించి అనుకూలమైన పార్టీకి ఓటు వేయాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండీ చాంద్ పాషా, డివిజన్ కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్, డివిజన్ నాయకులు, మనోహర్, చంద్రన్న, రాజక్క, కృష్ణవేణి, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

కొత్తూరులో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-లక్షెట్టిపేట్

మండలంలోని కొత్తూరు గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన అంశాలను సర్పంచ్ సొల్లు సురేష్ ప్రజలకు వివరించినరు. నవంబర్ 30వ తేదిన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మోటాపలుకుల శ్రీనివాస్, వార్డు సభ్యులు గోళ్ళ వెంకన్న, గోలేటి మహేష్, ముఖ్య నాయకులు కటుకం రమేష్, ఎంబడి రమేష్, అంకతి తిరుపతి, చేరుకు తిరుపతి, గోళ్ళ వెంకటేష్, ఆకుల స్వామి, అచ్చే రాజయ్య పాల్గొన్నారు.

అమ్మ ఒడి ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-తాండూర్

అమ్మ ఒడి ఎన్‌జీఓ అన్నదాత ప్రాజెక్టు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమము విజయవంతంగా నిర్వహించారు. ప్రతి ఆదివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమం 220వ వారం అన్నదాన కార్యక్రమంలో బెల్లంపల్లి కాంటా ఏరియాలోని యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 400 మందికి అన్నదానం చేశారు. అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు అమ్మ నాన్న సునాని మధుర-అంగత్, అక్క రుక్మిణి, తమ్ముళ్లు సందీప్, సుజిత్, అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, మల్లక్క, నారయణ, చెంధు, గన్నెవరం తిరుమల చారి, సురేష్, బియ్యాల



ఉపేందర్, యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కెసబొయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-తాండూర్

తిలక్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉదయం 8 గంటలకు అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. బెల్లంపల్లి మార్కెట్ చౌరస్తావద్ద ఆదివారం భవన నిర్మాణ కార్మికులు కూలీలకు అల్పాహారం పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగంగా అల్పాహారాన్ని పంపిణీ చేసినట్లు ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు తెలిపారు. పేదలకు సహకారం అందించేల ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. తమ వంతుగా కార్మికులకు అండగా ఉండేలా కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు. దాతలు సహకారం అందిస్తే ఇలాంటి కార్యక్రమాల నిర్వాహణకు మరింత మంది వస్తారన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ నాయకులు రత్నం రాజన్న కంటెవాడ నగేష్ కుమార్, గెల్లీ జయరాం యాదవ్, వెంకట్ రాజ్యం, లింగాల రాజేష్, గంట శ్రీనివాస్, రాజ్ కుమార్, మల్లయ్య, మేకల రాజయ్య. మోహన్ రావు, కందుల సత్తయ్య, మహేందర్‌రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు

క్రీడాకారులకు సన్మానం

నవతెలంగాణ-కాసిపేట

కాసిపేట పోలీస్ స్టేషన్‌లో సాఫ్ట్ బేస్‌బాల్ క్రీడలో జాతీయ స్థాయి పోటీలో తెలంగాణ తరుపున రాణించిన క్రీడాకారులను ఎస్సై గంగారాం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. జిల్లాకు చెందిన సోమగూడెం క్రీడాకారులు డేనియల్, సాయి కృష్ణలు ఇటీవల హరియాణాలో జరిగిన సాఫ్ట్ బేస్‌బాల్ పోటీలో మహారాష్ట్రతో 6-4తో విజయం సాధించి, సెమీ ఫైనల్లో మధ్యప్రదేశ్ 10-9తో విజయం సాధించారు. పట్టుదల కృషితో తెలంగాణ రాష్ట్ర తరుపున జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకాలను ఎస్సై గంగారాం అభినందనలు. తెలిపారు. అతికేటి సందీప్ కుమార్, సాఫ్ట్ బేస్‌బాల్ రాష్ట్ర కోచ్ ఉప్పులేటి వెంకటేశ్ అభినందించారు.



నవతెలంగాణ

నాయకుల్లో గుండి బ్రిడ్జి గుబులు

- ఎన్నికల బహిష్కరణకు గ్రామస్తుల నిర్ణయం
- పంచాయతీ పరిధిలో ప్రచారం నిషేధం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గుండి గ్రామానికి వెళ్లే వాగుపై ఉన్న అసంపూర్తి బ్రిడ్జి నేడు నాయకుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. 2014లో రూ.8 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా నేటికీ పూర్తి కాకపోగా గ్రామస్తులు వర్షాకాలంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాగు దాటాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత అన్ని ఎన్నికల్లో నాయకులు బ్రిడ్జి పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం తప్ప చేసింది ఏమి లేదు. ప్రస్తుతం గ్రామపంచాయతీ ప్రజలంతా పార్టీలతో సంబంధం లేకుండా ఐక్యమై ఎన్నికలు బహిష్కరించారు. దీనికి ఇప్పటికే గ్రామానికి వెళ్లే రహదారితో పాటు గ్రామాల్లోని పలుచోట్ల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నాయకులెవరు ప్రచారానికి రావద్దని హెచ్చరించారు.

ఎన్నికల బహిష్కరణకు గ్రామస్తుల నిర్ణయం

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ చాలా అమూల్యమైనది. అయినప్పటికీ నాయకులు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో విఫలం కావడంతో గ్రామస్తులంతా ఐక్యం కావలసి వచ్చింది. ఎన్నికల బహిష్కరణకు నిర్ణయం తీసుకోవడంతో పాటు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జిల్లాలో రహదారులు లేని పలు గ్రామాల ప్రజలు గుండి గ్రామస్తుల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు. ఇలా చేస్తే ప్రజాప్రతినిధులు మారుతారని పలువురు అనడం కనిపిస్తోంది.

నేటికీ ప్రారంభం కాని ప్రచారం

గ్రామపంచాయతీ పరిధిలో నేటికీ ఏ పార్టీ కూడా ప్రచారాన్ని ప్రారంభించలేదు. వర్షాకాలం తగ్గగానే వాగుపై తాత్కాలిక రహదారి నిర్మించారు. అయితే గ్రామస్తులు నిర్ణయం మేరకు వర్షాకాలం తగ్గినప్పటికీ తాత్కాలిక రహదారి ఏర్పాటు చేయలేదు. రైతులకు పత్తి పంట చేతికి వస్తుండడంతో దానిని జిల్లా కేంద్రంలో అమ్మడానికి వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో గ్రామస్తులంతా కలిసి సర్పంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం తాత్కాలిక రహదారి నిర్మించుకున్నారు. అయినప్పటికీ ఇటు అధికారపక్షం కానీ అటు ప్రతిపక్షాలు కానీ ప్రచారానికి రావడానికి సాహసించడం లేదు. చివరి వరకు గ్రామస్తులు ఇలాగే ఉంటే ఉన్నతాధికారులు కల్పించుకొని వారికి హామీ ఇచ్చే పరిస్థితి కూడా వస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

- ఎంపీపీ విమలబాయి

నవతెలంగాణ-వాంకిడి

అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎంపీపీ ముండె విమల బాయి అన్నారు. ఆదివారం మండలంలోని చిలాతిగూడ, కొలాంగూడ, తల్పన్‌గూడ, రోహినిగూడ గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కోవలక్ష్మికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అందకారంలో ఉండాల్సి వస్తుందని, కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మవద్దని, తెలంగాణ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసే ఓట్లు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కాంగ్రెస్‌కు ఓటు కూడా అడిగే అర్హతలేదని, ఐదు సంవత్సరాలు ఆరుగురు ముఖ్యమంత్రులు మారుతారని ఆమె ఎద్దేవ చేశారు. అనంతరం బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మడావి రేణుక, బీఆర్ఎస్ నాయకులు దీపక్, పెందూర్ మధూకర్, శంకర్, మాణిక్‌రావు, రెహమాన్, ముజాద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు

నవతెలంగాణ-నార్నూర్

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమవుతుందని జేడ్పీ ఛైర్మెన్ జనార్ధన్ రాథోడ్, సిర్పూర్(యు) జేడ్పీటీసీ కోవా అరుణ అన్నారు. ఆదివారం మండలంలోని తాడిహత్నూర్, ఎంపల్లి, గుండాల, ఖంపూర్ గ్రామాల్లో నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం గాదిగూడ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. పార్టీ మేనిఫెస్టోను తెలియజేస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు సాధ్యమని వారు అన్నారు. ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం చేయని అభివృద్ది తొమ్మిదేండ్లలో జరిగిందన్నారు. మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఇందులో వైఎస్ ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు యుర్వేత రూపదేవ్, మండల అధ్యక్షుడు మెస్రం హనుమంత్ రావ్, కోఆప్షన్ మెంబర్ దస్తగిర్, పీఏసీఎస్ ఛైర్మెన్ అడే సురేష్, ఖాసీం, మాజీ జేడ్పీటిసి పురస్కర్ రూపావతి, మోరే నర్సింగ్, రాథోడ్ శివాజీ, కాంబ్లే ఉద్ధవ్ పాల్గొన్నారు.

రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు ఎన్నికల వ్యూహం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శంకర్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

సాధారణ ఎన్నికల్లో పొత్తుల విషయంపై రాష్ట్ర నాయకత్వం ఇచ్చే సూచనలు ఆధారంగా జిల్లాలో ఎన్నికల వ్యూహం ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణి శకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తిరుమల లాడ్జ్‌లో జిల్లా కార్యవర్గ సభ్యుడు తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పొత్తుల విషయమై ఇంకా ఏమి తేలలేదని రాష్ట్ర నాయకత్వం ఇచ్చే సూచనల ప్రకారం జిల్లాలో వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. సెక్యులర్ భావనతో ఉన్న పార్టీలతో కలిసి పనిచేసే ఆలోచనలో రాష్ట్ర నాయకత్వం ఉందన్నారు. దీనిపై ఇప్పటికే స్పష్టమైన వైఖరి వెల్లడించినట్టు తెలిపారు. జిల్లా నాయకత్వం కార్యకర్తలను సమన్వయం చేసుకొని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో దిశ నిర్దేశం చేయాలన్నారు. అందరూ రాష్ట్ర నాయకత్వ ఆదేశాలను పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బద్రి సత్యనారాయణ, జిల్లా నాయకులు బోగే ఉపేందర్, జాడి గణేష్, రాయల నర్సయ్య, పిడుగు శంకర్, రమేశ్, బుద్ధజి, మల్లికార్జున్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జిల్లా స్థాయి కరాటే ఎంపిక పోటీలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జిల్లా స్థాయి కరాటే ఎంపిక పోటీలు ఉత్సాహంగా సాగాయి. అండర్-14, 17,19 సంవత్సరాల విభాగంలో బాలబాలికలకు వివిధ వెయిట్ కేటగిరీలలో వేరువేరుగా పోటీలు నిర్వహించారు. ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం, దేహదారుఢ్యానిచ్చే కరాటే విద్యలో క్రీడాకారులు రాణించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులను అత్యంత పారదర్శకంగా పోటీలు నిర్వహించి జోనల్ స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెటా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ స్వామి, పోటీల ఆర్గనైజర్ మిట్టు దత్తు, న్యాయ నిర్ణేతలు ప్రవీణ్, ముఖేష్, కరాటే మాస్టర్లు, పోషకులు పాల్గొన్నారు.

గిరి గ్రామాల్లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డి మండలంలోని గిరి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం ప్రారంభించారు. గ్రామాలకు వచ్చిన ఆయనకు ఆదివాసీ సంస్కృతి ప్రకారం స్వాగతం పలికారు. మాలేబోరిగాం, అంకోలి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారెంటి కార్డులను వివరిస్తూ ఆదరించాలని కోరారు. ఆదివాసీలు తమ సాంప్రదాయ నృత్యాలు, డప్పు చప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. అంకొలి గ్రామంలోని పోచమ్మతల్లి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పార్టీలో చేరాగా వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. కంది శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనను ఓడించడానికి జోగు రామన్న, పాయల శంకర్ ఇద్దరూ ఒక్కటయ్యారని, పొరపాటున వారిని నమ్మి ఓటువేస్తే మళ్లీ కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ హామీలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంటరీ పరిశీలకురాలు పి.శాంతకుమారి, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, ఎస్టీ సెల్ జిల్లా ఛైర్మెన్ సెడ్మాకి ఆనంద్‌రావ్, డీసీసీబీ డైరెక్టర్ బాలూరి గోవర్ధన్‌రెడ్డి, డీసీసీబీ మాజీ ఛైర్మెన్ ముడుపు దామోదర్ రెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ దుర్గం రాజేశ్వర్, ఐనేని సంతోష్‌రావు, కొండూరి రవి, గణపతిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు

నవతెలంగాణ- ఆదిలాబాద్ అర్బన్

సంక్షేమం వైపు దూసుకెళ్తున్న బీఆర్ఎస్ వైపు ప్రజలు చూస్తున్నారని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని మహాలక్ష్మివాడలో యువ నాయకుడు గణేష్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ మహిళలకు ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి విస్మరించిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల జాడ లేదని, జీరో అకౌంట్ తీయించి ఖాతాలలో రూ. 15 లక్షల జమ చేస్తామని చెప్పి మభ్య పెట్టారని ఆరోపించారు. ఉచిత గ్యాస్ పంపిణీ చెప్పి ఓట్లు దండుకొని గ్యాస్ ధరను రూ.1200 పెంచినందుకు ఓట్లు వేయాలా..? అని ప్రశ్నించారు. పేద, బడుగు, బలహీన ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. రైతు బంధు, రైతు బీమా, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు రూ.2 వేల పెన్షన్ అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమన్వయ అధ్యక్షులు రోకండ్ల రమేష్, అలాల్ అజయ్, బండారి సతీష్, అశోక్ స్వామి, పందిరి భూమన్న, కొండా గణేష్, ఇజ్జగిరి సంజయ్, సాయి, గోలి శంకర్, ఆశక్క, రమక్క, కస్తాల ప్రేమల, బుజ్జక్క పాల్గొన్నారు.

ఘనంగా కుమురం సూరు వర్ధంతి

నవతెలంగాణ-నార్నూర్

గాదిగూడ మండల కేంద్రంలో ఆదివారం కుమురం సూరు 26వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అధితిగా హాజరైన జేడ్పీ ఛైర్మేన్ జనార్ధన్ రాథోడ్ పాల్గొని సూరు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడి అమరులైన కుమురం సూరు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసులకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలు, పొడు భూములకు పట్టాలు ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆడా చంద్రకళ రాజేశ్వర్, వైస్ ఎంపీపీ యోగేష్ , కుమురం సూరు సంఘం మండల అద్యక్షులు దేవ్‌రావ్, కోలం సంఘం రాష్ట్ర కార్యదర్శి వసంత్‌రావ్, కోలాం సంఘం మహిళ అధ్యక్షులు తుక్కుబాయి, ఎంపీటీసీ రాథోడ్ కిరణ్, జీవ వైవిధ్య కమిటీ సభ్యులు మర్సుకొల తిరుపతి, ఐటీడీఏ డైరెక్టర్ లచ్చు పాల్గొన్నారు.